

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 9 నవంబర్ 2025 5 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


# కామారెడ్డిలో కాంగ్రెస్ పగ్గాలు

# ఎవరి చేతికి ?



**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి చుట్టూ రాజకీయ వేడి తీవ్రతరం అవుతోంది. ఈసారి డిసిసి పీఠం కోసం మొత్తం 28 మంది దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తనయుడు ఇలియాస్ కూడా నామినేషన్ దాఖలు చేయడం జిల్లాలో రాజకీయ ఊహాగానాలకు మరింత ఊపునిచ్చింది. తాజాగా ఏఐసీసీ ఇన్‌ఛార్జి రాజ్‌పాల్ కరోరా కామారెడ్డికి వచ్చి ఆశావాహులతో చర్చలు జరపడం, "పాతవారిపై ఆధారపడకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వాలి" అనే సంకేతాలు ఇవ్వడం జిల్లాలో సమీకరణాలను మారుస్తోంది.పదవికి దరఖాస్తు చేసినవారిలో మెజారిటీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందినవారే కావడం మరో ఆసక్తికర అంశం. ఇదే సమయంలో ఎల్లారెడ్డి%-%జుక్కల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ అభ్యర్థులకు మద్దతుగా బలమైన ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక పాత డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు పేరును మరోసారి తెరపైకి తెచ్చే ప్రయత్నం కూడా జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధిష్టానం పాతవారికి అవకాశం ఇవ్వకపోతే, కొత్తవారిలో తన కుమారుడు ఇలియాస్‌ను నిలబెట్టాలని షబ్బీర్ అలీ ప్రయత్నిస్తున్నారని చర్చ సాగుతోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితంగా అజారుద్దీన్ మంత్రివర్గంలోకి రావడంతో షబ్బీర్ అలీకి ఎదురైన నిరాశ కూడా ఈ రేసును మరింత ఆసక్తికరంగా మార్చింది.ప్రస్తుతం 28 మంది అభ్యర్థుల్లో ప్రధానంగా ముగ్గురు మధ్య పోటీ నడుస్తున్నట్లు తెలుస్తోంది. షబ్బీర్ అలీ ప్రత్యర్థి వర్గం మొత్తం ఎల్లారెడ్డి%-%జుక్కల్ శ్రేణుల అభ్యర్థి వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. రెండు గ్రూపులుగా చీలిపోయిన కామారెడ్డి కాంగ్రెస్, ఎవరి వైపు తుది తీర్పును ఇస్తుందనేది హాట్ టాపిక్‌గా మారింది.ఏది ఏమైనా ం డిసిసి పగ్గాలపై అధిష్టానం నిర్ణయమే ఫైనల్. కామారెడ్డి నుంచి ఎవరి పేరు ముందుకు వస్తుందో అన్నదానిపై కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ అత్యున్నతానికి చేరుకుంది.

## వసతి గృహములో దొంగలు

### - హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో తరచూ దొంగతనాలు
### - పనిచేయని సీసీ కెమెరాలు
### - సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

**సూర్య కామారెడ్డి టౌన్**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతిగృహంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగుడు చొరబడి విద్యార్థినిలకు సంబంధించిన నాలుగు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లినారు.హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం తోటే తరచూ దొంగతనాలు సంభవిస్తున్నాయని ఆరోపిస్తూ వసతి గృహమునందు విద్యార్థినిలు ధర్నా చేశారు. వసతి గృహంలోని సీసీ కెమెరాలు పనిచేయడం లేదంటూ విద్యార్థినులు ఆరోపిస్తున్నారు.గత కొద్ది రోజులుగా వసతి గృహంలో సరైన భోజనం, వసతులు లేవంటూ విద్యార్థినిలు ఆరోపిస్తున్నరు.దొంగలను పట్టుకొని శిక్షించాలని, కనీసం ఇప్పుడైనా సరైన వసతులు కల్పించి మంచి భోజనాన్ని పెట్టించి రక్షణ కల్పించాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.






## ఉన్న రోడ్డును తీసేశారు

## కొత్త రోడ్డును మరిచారు

### - అవస్థలు పడుతున్న వాడి గ్రామస్తులు
### - తారు రోడ్డు వేయాలని గ్రామస్తుల ఆగ్రహం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం వాడి గ్రామానికి పచ్చల నడుకుడా నుండి మూడు కిలోమీటర్ల వరకు గతంలో తారు రోడ్డు ఉండేది . అది కాస్త దారి గుంతల మయం కావడంతో అయితే దానిని మరమ్మతు చేయడానికి ఆర్ అండ్ బి శాఖ ఉన్న రోడ్డును తీసివేసి కొత్త రోడ్డు పోయడానికి పనులను ప్రారంభించిన అధికారులు ఆదిలోని హంసపాదు అన్నట్లుగా కేవలం రోడ్డుపైన కంకర ను పరిచి తారు రోడ్డు పనులు మరిచిపోయారు. దీంతో వాడి గ్రామానికి వెళ్లడానికి గ్రామస్తులు ఇబ్బందుల పాలవుతున్నారు. రెండు సంవత్సరాల నుండి పనులను నిలిపివేసిన అధికారులు కొత్త తారు రోడ్డు పోయడానికి (మిగతా 2లో)

## అంతర్ జిల్లా దొంగల

## ముఠా అరెస్ట్

### - ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని ఎస్పీ జిల్లాలో పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు.గత నెల 31న చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో పాత జాతీయ రహదారి (నేషనల్ హైవే) పక్కన ఉన్న ఆటో ఎలక్ట్రికల్ రేకుల షెడ్డులోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి షెడ్డులో ఉన్న కారు, ఇతర వస్తువులు చోరీ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అలాగే ఇటీవల కామారెడ్డి పట్టణ పరిధిలో జరిగిన చోరీలపై నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా వివరాలు సేకరించారు. అయితే శనివారం నర్సన్నపల్లి కమాన్ వద్ద మరోసారి చోరీకి ప్లాన్ చేసి అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వీరిని విచారించగా దేవునిపల్లి, కామారెడ్డి, సదాశివనగర్ (మిగతా 2లో)



# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

### - నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేసిన అభయ హస్తం కాలనీ ప్రజలు

**సూర్య ఇందూర్**

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ ల ఆధ్వర్యంలో అభయ హస్తం కాలనీ గల "నర్మదా బాణా శివలింగం ఆలయంలో ఆయన పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ ల ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం



పాదయాత్ర నిర్వహించి,కాంగ్రెస్ పార్టీని అధికార పార్టీగా మార్చిన ఘనత రేవంత్ రెడ్డి కి చెందుతుంది అన్నారు, ముఖ్యమంత్రిగా ఆయన ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలకు అభయహస్తం అని పెట్టడం వల్ల,ఆయన స్ఫూర్తితోనే నిజామాబాద్ నగరంలో నివాస ప్రాంతానికి అభయహస్తం కాలనీ అని నామ కరణం చేసుకోవడం జరిగింది అని అన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాకుండా,సన్న బియ్యంతో ప్రజలకు కడుపు నింపుతున్నారు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం,500 కే సబ్సిడీ సిలిండర్, ఇలాంటి పథకాలు అమలు చేయడంవల్ల పేద ప్రజలపై ఆర్థిక భాగం తగ్గిందని అన్నారు,రేవంత్ రెడ్డి ఆయుర్ ఆరోగ్యాలతో, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందే విధంగా వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లని శివ, అభయ హస్తం కాలోని నాయకులు రాజారాం తిమ్మయ్య జమీర్ సునీత షబానా సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

### - కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు

**సూర్య ఎల్లారెడ్డి**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రేవంత్ రెడ్డి కి, ఆరోగ్యంతో, ఆనందంతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్ తో పాటు ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నాగం శ్రీనివాస్, గ్రామీణ ప్రాంత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హైదరాబాదులోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆశ్రయ ఆకృతి వికలాంగుల పాఠశాలలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్ తో కలిసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులకు పండ్లు, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వికలాంగుల పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, నాయకులు అంకం రాజు పటేల్, కాట్మండి సంతోష్ పాటిల్, శ్రీకాంత్ రెడ్డి, సుబ్బారెడ్డి, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణపై అవగాహసన

**సూర్య మోపాల్**

మోపాల్ లోని కేజీబీవీ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలికల భద్రత అత్యవసర పరిస్థితుల్లో స్వీయ రక్షణ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ సమస్యలను పేపర్ మీద రాసి డబ్బాలో వేస్తే పరిష్కారిస్తామని తెలిపారు. ఆర్ఎస్ఐ ప్రవంతి ఎస్ఎచ్ వో సుస్మిత, ప్రిన్సిపాల్ సుప్రజ పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు,బ్రెడ్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పదవి చేపట్టిన రెండు సంవత్స రాలలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జీవరత్నం, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, మండల నాయకులు ప్రభాకర్, కిష్టయ్య, షాహిద్ పాషా, నారాయణరెడ్డి, దేవయ్య, పర్వతరావు,దుర్గయ్య, లింగం, గణేష్, ఖలీమ్, పాల్గొన్నారు.

## అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నారు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అడ్డుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా నియోజకవర్గంలోని పలు డివిజన్లలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అక్కడి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సంబరాలు

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదినాన్ని శనివారం బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.పట్టణ కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండ స్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు నివాసంలో కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు ఆనందంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, టీఆర్ఎస్ ప్రభు త్వం పదేళ్లపాటు ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగించినా ,ఎక్కడా వెనుక డుగు వేయకుండా ప్రజల నమ్మ కాన్ని గెలుచుకుని కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చిన మగధీరుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ చైర్మన్ అబ్దుల్ ఖాలేక్, బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసిన్, మాజీ ఎంపీపీ ఎజాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, మైనార్టీ నాయకులు అజీమ్,శాహేట్,వహాట్, మాజీ కౌన్సిలర్ కిరణ్, యువ నాయకులు గౌస్,హజారే శంకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న రోడ్డును తీసేశారు కొత్త రోడ్డును మరిచారు

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వేల్పూర్ నుండి వాడి గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. రోడ్డుపైన వెళ్లేటప్పుడు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోవడం వల్ల రాత్రివేళ ప్రయాణం చేసే వాళ్ళు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. గ్రామం నుండి వైద్య సేవల కొరకు బయటకు వెళ్లడానికి గ్రామస్తులు ఆ రోడ్డుపైన ప్రయాణించాలంటే దుమ్ము ధూళి వలన ఇంకా అనారోగ్య పాలవుతున్నామని వాపోతున్నారు .ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఊరు దాటాలంటేనే నారకప్రాయంగా మారిందని తారు రోడ్డు వేయడానికి అధికారులకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో లేక నిధులు మంజూరు కాక గుత్తేదారు పనులు నిలిపివేశాడో అని అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. సంబంధించిన అధికారులు స్పందించి త్వరితగతన తారు రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేసి గ్రామస్తులకు రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్ అండ్ బి డిప్యూటీ డిఈఈ నాందేవ్ ని సంప్రదించడానికి సూర్య పత్రిక విలేఖరి ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేరు.

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

(సదశివానగర్), భిక్కనూరు పరిధిలో చేసిన 15 చోరీలకు పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు.నిజామాబాద్?, నిర్మల్? జిల్లాల్లోనూ.అలాగే నిజామాబాద్, నిర్మల్ (నిజామాబాదు అండ్ నిర్మల్) జిల్లాల్లో చోరీలకు పాల్పడినట్టు తేలింది. నిర్మల్, మహబూబాబాద్?కు చెందిన 8 మంది ముఠాగా ఏర్పడి ఈ చోరీలకు పాల్పడుతున్నారని ఎస్పీ వివరించారు. వివిధ జిల్లాల్లో సుమారుగా కిలోన్నర బంగారం, ఇతర ఆభరణాలు చోరీ చేసినట్టు ఆయన తెలిపారు. నిర్మల్ జిల్లా బాంని గ్రామానికి చెందిన షేక్ ట్రాఫిక్, షేక్ ఖాదర్, షేక్ ఖయ్యూమ్, షేక్ అజ్జు, మహబూబాబాద్ పట్టణానికి చెందిన బండారి అశోక్?లను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలిస్తున్నట్టు తెలిపారు. అనంతరం వీరిని కస్టడీకి తీసుకుని విచారించి చోరీ చేసిన సొత్తును రాబడతామన్నారు. ఇందులో అశోక్ పై 22 కేసులు, షేక్ అజ్జుపై 9, ఖాదర్?పై 17, ఖయ్యూమ్?పై 18, రఫీక్?పై ఒక కేసు ఉన్నట్టు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక కారు మూడు బైకులు, మూడు ఇనుప రాడ్లు, ఒక సుత్తి, స్క్రూ డ్రైవర్ ట్రైప్ వెపన్, డీజిల్ క్యాన్, ఒకటి వెహికిల్ దయాగ్నస్టిక్ స్కానర్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు విచారణలో చురుగ్గా పాల్గొన్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో కామారెడ్డి సబ్? డివిజన్? ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీసీఎస్, కామారెడ్డి రూరల్ సీఐలు శ్రీనివాస్, రామన్, దేవునిపల్లి ఎస్సై రంజిత్, సీసీఎస్ ఎస్సై ఉస్మాన్ పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మరియు పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, గుడుగుల శ్రీనివాస్, ఐరేని సందీప్ , ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి.. మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకపాత్ర పోషిస్తున్నారని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ.. ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పదేళ్లుగా దోపిడీకి గురైన తెలంగాణను గాడిలో పెట్టేందుకు రేవంత్ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్,లు లద్దు, అంజద్, పోదిళ్ల రాజు, కన్నయ్య, రవీందర్ గౌడ్, మహమ్మద్అన్వర్, బట్టుమోహన్, తేజ ప్రసాద్, రామ్మోహన్, కాళ్ల గణేష్, ఆనందరావు, లక్క పతిని గంగాధర్, నర్సింలు, వల్లి శెట్టి లక్ష్మీరాజ్యం , అజీజ్ ,ఖుర్షీద్, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, అజీజ్, సురేష్,సిరాజుద్దీన్, పంపరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటేసి సునితమ్మను భారీ మెజార్టీతో గెలిపించండని ప్రచారం

**సూర్య,లింగంపేట్**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాగంటి సునీతమ్మను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ బృందం జూబ్లీహిల్స్ లోని 33,34 బూతులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.జూబ్లీహిల్స్ లోని షేక్పేట్ ఇన్చార్జి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆదేశానుసారం గత పది రోజులుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నామన్నారు.ఈ సందర్భంగా



ఆయన ఓటర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిన ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీలతో 420 హామీలు,4 వేల పింఛన్, ఆడబిడ్డలకు 2500/- రూపాయాలు ఇస్తానని హామీలిచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను ఆగం చేసిందని వారికి వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి సునితమ్మను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకుంటున్నామని తెలిపారు.ఈ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా సునీతమ్మ భారీ మెజార్టీ గెలవడం ఖాయమని అయన జోష్యం చెప్పారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టపాసులు కాల్చి,కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయినేని వెంకటేశ్వర్ రావు,విండో మాజీ చైర్మెన్ అశోక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,కాంగ్రెస్ నాయకులు భరత్, విఠల్,జైల్‌సింగ్,గంగాధర్,షబ్బీర్,బోజన్న,శ్రీనివాస్, హరీష్,గంగాపోశెట్టి, ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవాలయ యంత్ర విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య- నవీపేట్**

మండలంలోని మహంతం గ్రామం లో శ్రీ పెద్ద పోచమ్మ, శ్రీ భూ లక్ష్మమ్మ, శ్రీ ఐదు చేతుల పోచమ్మ, శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ మారేడమ్మ మరియు పోతరాజు దేవాలయ యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రమాలను మల్లారం పిట్ల కృష్ణ మహారాజ్ మరియు శశాంక్ జోషిలు శనివారం నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ంలోని అన్ని కులాల సభ్యులు అంతా కలిసి ఈ దేవాలయాల ప్రతిష్టాపన మహోత్సవాలను 6 వ తేదీ నుండి హెూమాలు, యజ్ఞలు మరియు విశేష పూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ పెద్ద పోచమ్మ, శ్రీ భూలక్ష్మి దేవతల గుడులను మాజీ ఉపసర్పంచ్ పల్లికొ ండ పోశెట్టి సొంత నిధులతో నిర్మించగా విగ్రహాలను శ్రీ యనమల సుబ్బ మ్మ వెంకటరెడ్డి గార్ల జ్ఞాపకార్థం కుమారుడు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యు లు విగ్రహాలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులతో పాటు ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంగెం శ్రీనివాస్, మాజీ సర్పంచులు మేకల దేవిదాస్, మేకల రాజేశ్వర్, బండ్ల రాములు, ఆలయ కమిటీ సభ్యులు నీరడి భూషణ్, సంగెం శ్రీనివాస్, సుంకరి రాజు, మెట్టు రాజేశ్వర్, బాగా శ్రీనివాస్, బాల్ రెడ్డి, మెట్టు కిషోర్, రమణ మరియు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బ్లీహిల్స్ ఎన్నికల్లో ముమ్మర ప్రచారంలో బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా... రహమత్ నగర్ డివి జన్ కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి ముమ్మర ప్రచారం చేస్తున్నారు ఈ ప్రచారం లో బిజెపి రాష్ట్ర నాయకుడు డా. పైడిఎల్లారెడ్డి శనివారం సాయం త్రం సూర్య మేజర్ న్యూస్ తో చరవానిలో మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనను గాలికి వదిలేసి... కుమ్ములాడుకుం టున్నారని...ఈ ఉప ఎన్నికల్లో బిజెపి గెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం... తన వైఫల్యాలని.. చేతగాని తనాన్ని ఒప్పుకొని ప్రభుత్వం తన తప్పులని సరిదిద్దుకొని పరిపాలన పైన దృష్టి పెడుతుందని....గత సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని. కాబట్టి ఈ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ బిజెపి గెలుపు చెంపపెట్టు లాంటిదని.

## టిడిపి పార్టీకి జిల్లాలో పూర్వ వైభవం తేస్తాం

**-టిడిపి జిల్లా అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి**

**సూర్య,లింగంపేట్**



టిడిపి పార్టీకి జిల్లాలో పూర్వ వైభవం తేస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి అన్నారు.ఆయన శనివారం లింగంపేట్ మండ ల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.లింగంపేట్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావు,నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి జగ్గీ జయరాజ్,మాజీ ఎంపీపీ రాజ్ దాస్, ఆధ్వ ర్యంలో లింగంపేట్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చారు.అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు విశ్వేశ్వర్ శర్మ, జనరల్ సెక్రెటరీ బండారి వెంకటరెడ్డి,టిడిపి నాయకులు కృష్ణ, తిరుపతి, ఎక్కపల్లి సంగన్న,హెూసన్న,శంకర్,గోపాల్,రాజు, కాశిరాం,గంగారం,సాయిలు,బంగ్లా సాయిలు, పోషన్న,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**సూర్య,భీమ్‌గల్**

అమాయక ప్రజలను అరచేతిలో వైకంఠం చూపిస్తామని అబద్దాలు చెప్పి లక్కీ డ్రా, బంపర్ డ్రాల పేరు చెప్పి మోసం చెయ్యాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని భీమ్‌గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. సర్కిల్ పరిధిలో రియల్టార్లు, వాహన షో రూమ్ వాళ్ళు, ఇతర దుకాణాల వ్యాపారులు కొందరు వినియోగధారులను మోసం చేసేందుకు లక్కీ, బంపర్ డ్రా లు నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై సందీప్ తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమ అమ్మకాలను విచ్చలవిడిగా పెంచుకోవడానికి ఈ డ్రా ల పేరిట మోసం చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భీమ్ గల్ సర్కిల్ పరిధిలోని మోర్తాడ్, కమ్మర్ పల్లి లో ఇలాంటి డ్రా లు నిర్వహిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఎక్కడైన, ఎవ్వరైన ఇలాంటి లక్కీ, బంపర్ డ్రాలు నిర్వహి ంచిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.డ్రా నిర్వాహకుల మాయమాటలకు మోసపోవద్దని అన్నారు. ఈ లక్కి డ్రాల నిర్వహణ చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలున్నాయని ఆయన వెల్లడించారు. ఇలాంటి డ్రాల నిర్వాహకులు ప్రజల వద్ద తమ టార్గెట్ డబ్బులను గుంజి పారిపో వడం, ఐ. పీ పెట్టడం చేస్తారని సీ. ఐ తెలిపారు. అందుకే ప్రజలు ఇలా ంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డి పేట్**

మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ధర్మ రెడ్డి గ్రామ విద్యార్థులు కార్తిక్ ,రుచితా,దుర్గయ్యా,విష్ణువర్ధన్, పీఈటి సబాత్ కృష్ణ లు రాష్ట్రస్థాయి నెట్ బాల్, రబ్బీ క్రీడలకు ఎంపికైన సందర్భ ంగా శనివారం స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, విద్యార్థులను పీఈటి నీ శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఎ మీరాతాయి, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు గుల్లపల్లి నారాయాణ, భుమాగౌడ్, అయ్యాపల్లి మల్లేష్ ,అయ్యాపల్లి సాయిబాబు, పాల్గోన్నారు.

## 3.21 లక్షల విరాళం అందజేసిన భక్తుడు

**సూర్య రాజంపేట**



నిజామాబాద్ వాసి గోల్కొండ మనీ కృష్ణారెడ్డి తన కోరిక నెరవేరిందని భావించి, మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి రూ.3,21,000 విరాళం అందజేశా రు.శనివారం ఆలయాన్ని దర్శించుకున్న ఆయన, స్వామివారి అభివృద్ధి కార్యక్రమాలకు ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి కుటుంబానికి స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు.

## ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక సిని మా టాకీస్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టి నరోజు వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు దయాకర్ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్,ఎస్సి సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్, పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి రవి,మహిపాల్ రెడ్డి, కొటన్ స్వామి,యాదగిరి, ఎల్లం,ద్యాగల కిరణ్, నరేందర్ రెడ్డి, బాబు,వినోద్ గౌడ్,శ్యామ్ రెడ్డి,రాకేష్ రెడ్డి,కొండల్ రెడ్డి,నీల ఆంజనేయులు, రాంచద్రం,గుండె బాబు, లోకేష్,దయాకర్, సోహైల్,నందు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఫీట్స్ వచ్చిన వ్యక్తిని కాపాడి మానవత్వం చాటిన ట్రాఫిక్ కానిస్టేబుల్ పవన్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని అర్సపల్లి ప్రాథమిక హాస్పిటల్ పక్కన ఫిట్స్ వచ్చి రోడ్డు మీద పడిపోయాడు సకాలంలో ట్రాఫిక్ పి.ఎస్ కానిస్టేబుల్ పవన్ కుమార్ రైల్వే గేటు దగ్గర ట్రాఫిక్ జామ్ అయితే క్లియర్ చేసుకుంటా వచ్చి ఫస్ట్ ఎయిడ్ చేయించి, అతని తల్లి తండ్రులను పిలిపించి ఆటోలో పిట్స్ వచ్చిన గవర్నమెంట్ హాస్పిటల్ కి తగిన చికిత్స కొరకు అతని తల్లిదండ్రి ద్వారా పంపించారు. సకాలంలో స్పందించి పిట్స్ వచ్చిన సాయి ని ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్ కి పంపి ప్రాణాపాయం నుండి కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్ పవన్ ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అభినందించారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**సూర్య- నవీపేట్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షులు నేతికుంట భగవాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మంచి కోరే ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మొస్రా సాయరెడ్డి, సంజీవ్ రెడ్డి, షేక్ మూస, భీమర్తి మోహన్, నేతికుంట గోపాల్, వసంత్, జబీర్, జీవన్ నాయక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే బిల్లులు చెల్లించాలి

**సూర్య కామారెడ్డి టౌన్**

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని 16 వరకు చెల్లించకపోతే, 17 నుండి వంట బంద్ చేస్తామని, సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హెచ్చరించారు. జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహా సభ ఈరోజు పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ



యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యా హ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే గారు హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యా హ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కింది స్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పు ల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగు తున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేం దుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ మరియు వంట కార్మికులు పాల్గొన్నారు అధ్యక్షులుగా సరస్వతి కార్యదర్శిగా వెంకటేష్ కోశాధికారిగా వాణి ఉపాధ్యక్షులుగా దుర్గయ్య రాజమణి ప్రమీల సహాయ కార్యదర్శులుగా పరశురాములు సత్తయ్య లావణ్య రజిత ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు,మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం

**సూర్య ఇందూర్**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి భవనం కోట గల్లిలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్ జెండా ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. టియుసిఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యం, ఎస్.ఎల్ పద్మ లు భారత కార్మికోద్యమం, కార్మిక హక్కులు, చట్టాలపై క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ లు మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడీ ఇప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. పైగా ఉన్న



ఉద్యోగాలను తొలగిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలను అప్పగిస్తున్నారన్నారు. కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూల చట్టాలను తీసుకొస్తున్నారనీ ఆరోపించారు. అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లనీ అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటుఇటుగా కేంద్ర ప్రభుత్వం వైఖరిని అవలంబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గంపైనే ఉన్నదన్నారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు తమ పాటలతో చైతన్యపరిచారు. ఈ శిక్షణా తరగతుల్లో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా కోశాధికారి సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, లింగం, కిరణ్, రవి, రెహనా వివిధ ప్రజాసంఘాల నాయకులు గోదావరి, కే.గణేష్, సాయిబాబా, అమూల్య, పద్మ, ఈశ్వరి, శోభ, సుమలత, సుజాత, లత, లాలయ్య శాంతి కుమార్, విజయ్, శ్రీధర్, రాజేశ్వర్, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల మధ్యన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను గ్రహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి అన్ని విధాల పేదలకు ఆరోగ్యానికి సంబంధించిన కొనసాగుతుందని ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉరుదొండ రవి, పంపరి శ్రీనివాస్ , శ్రీకాంత్ , చాట్ల వంశీ , విజయ్ కుమార్ రెడ్డి , శ్రీనివాస్ ,శ్రీకాంత్ ,కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....**

షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు యువజన అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల మధ్య ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# దుబాయిలో అమీనాపూర్ వాసి మృతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామానికి చెందిన తాంద్రాల మహిపాల్ 36 అనే వ్యక్తి గుండెతో పోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బ్రతుకుతెరవు నిమిత్తం ఈయన దుబాయ్ వెళ్లినట్లు గత ఐదు నెలల క్రితం ఇండియాకు వచ్చి మళ్లీ దుబాయ్ వెళ్లినట్లు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తె లు ఉన్నారు .కుటుంబం చాలా ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన మరణం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులు రోదిస్తూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

# తాగి వాహనం నడిపితే జైలుకే

**- జిల్లాలో జోరుగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు - సి ఐ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రంకన్ డ్రైవ్ కారణంగా అధికంగా యాక్సిడెంట్లు అవుతున్నాయి. దీంతో పోలీసులు మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిత్యం డ్రంకన్ డ్రైవ్ (డ్రంక్ డ్రైవ్) తనిఖీలు చేపడుతూ.. మందుబాబుల ఆటకట్టిస్తున్నారు. తాగి బండ్లు నడుపుతూ దొరికిన వారికి కోర్టుల్లో ప్రవేశపెడుతున్నారు. డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో కోర్టులు జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలపై పోలీసులు ఓవైపు అవగాహన కల్పిస్తున్నారు. ట్రాఫిక్? నిబంధనలు (ట్రాఫిక్ రెగ్యులేషన్స్) పాటించాలని పేర్కొంటున్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని సైతం ఆయా కార్యక్రమాల్లో భాగంగా స్పష్టం చేస్తున్నారు. మరోవైపు నిత్యం డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. అయినా వాహనదారులు పెడచెవిన పెడుతున్నారు. రెండోసారి కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.

# స్వీయ రక్షణపై అవగాహసన

**సూర్య మోపాల్**

మోపాల్ లోని కేజీబీవీ పాఠశాలలో షీటిం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలికల భద్రత అత్యవసర పరిస్థితుల్లో స్వీయ రక్షణ పై అవగహన కల్పించారు. విద్యార్థులు తమ సమస్యలను పేపర్ మీద రాసి డబ్బాలో వేస్తే పరిస్కారిస్తామని తెలిపారు. ఆర్ఎస్ఐ స్రవంతి ఎస్ఎచ్ వో సుస్మిత, ప్రిన్సిపాల్ సుప్రజ పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**సూర్య వేల్పూర్**



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి సేవ చేస్తూ నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, గౌరాయి నరేందర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా

**సూర్య రాజంపేట**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు చౌదరి రాజు, యూత్ అధ్యక్షుడు క్యారం భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్గొండ్ గ్రామంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు రేవంత్ రెడ్డి ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివయ్య, నారాయణ, లక్ష్మన్, రమేష్, సంజీవ్ రెడ్డి, సాయిలు, శ్యామయ్య, మధుసూదన్, బస్వారెడ్డి, తుల రవి, యూత్ సభ్యులు, వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అగ్నిప్రమాదం

**- 3500 గన్నీ బ్యాగులు దగ్ధం - రూ" 2 లక్షల నష్టం**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోనీ పోచారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘం ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంబవించింది. ఈ అగ్నిప్రమాదంలో కొనుగోలు కేంద్రం వద్ద నిలువ ఉన్న సుమారుగా 3500 ల కొత్త ఖాళీ గన్ని బ్యాగులు, 4 టార్పాలిన్స్ కాలిపోయినట్లు ఇంచార్జ్ ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు 2 లక్ష రూపాయల నష్టం వాటిలిందని ఆయన తెలిపారు. ఈ అగ్ని ప్రమాదం జరిగిన విషయమై పోలీస్ స్టేషన్లో గ్రామ సంఘం అధ్యక్షురాలు పి.లక్ష్మి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య కామారెడ్డి టౌన్**



శనివారం రోజున రాష్ట్ర రాజధాని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ రేవంత్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి.

# పురుగుల మందు పిచికారి తీసుకోవలసిన జాగ్రత్తలు

**సూర్య వేల్పూర్**

రైతులు వ్యవసాయ క్షేత్రాలలో పంటలకు వాడే పురుగుల మందు పిచికారి చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. ముందుగా పిచికారి చేసే ముందు మందుల డబ్బు పై ఉన్న నిబంధనలు చదువుకోవాలని చేతికి తొడుగులు, మాస్క్,బూట్లు, రక్షణగా తప్పనిసరిగా ధరించాలని, గాలి దిశకు వ్యతిరేకంగా పిచికారి చేయరాదని, పిల్లలు, జంతువులు,గర్భిణీ స్త్రీలు పిచికారి ప్రాంతానికి రాకుండా చూడాలని ,రైతులు పిచికారి చేసిన వెంటనే స్నానం చేసి బట్టలు విడిగా ఉతికి ఆరబెట్టాలని పొలంలో తినడం, త్రాగటం చేయరాదు అని సూచించారు. ఖాళీ అయిన డబ్బాలను మళ్లీ ఉపయోగించరాదని పూడ్చి పెట్టాలని గాలి తక్కువ ఉన్న సమయంలో ఉదయం లేదా సాయంత్రం మాత్రమే పిచికారి చేయాలని రైతులకు సూచించారు.